# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 151
పేజీలు : 08 | వెల: రూ.5/-

సోమవారం
మార్చి 10, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




7లో..

## సద్గుణవంతుడు.. సుగుణాకర్ రాజు

- 30 సెకండ్ల ఆపరేషన్ తో రికార్డు
- వైద్యుడిగా విశిష్ట సేవలు
- సేవా కార్యక్రమాలలో తనదైన ముద్ర
- 16 సార్లు బెస్ట్ డాక్టర్ అవార్డులు

వివరాలు2లో..






# నేతన్నల మహాసభ సూపర్ హిట్

- పద్మశాలీ నేతల్లో నూతనోత్సాహం
- హోరెత్తించిన కులస్తులు
- ఆట, పాటలతో దద్దరిల్లిన ప్రాంగణం
- ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన నేతన్నలు
- ఆకట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రసంగం
- అభివృద్ధిలో భాగస్వామినవుతానంటూ సీఎం హామీ

హలో పద్మశాలి..చలో హైదరాబాద్ పిలుపుకు యావత్ పద్మశాలీలోకం స్పందించింది. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన వారే కాకుండా చుట్టు పక్కల రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో స్థిరపడిన పద్మశాలీలు సైతం పెద్ద ఎత్తున మహా సభకు తరలి వచ్చారు. వేలాదిగా తరలివచ్చున నేతన్నలతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఆదివారం మధ్యాహ్నం నుంచే పద్మశాలీ కులస్తులతో దద్దరిల్లింది. ఆటా, పాటలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. అయితే సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పద్మశాలి బిడ్డల పోరాటం, త్యాగం లేకుంటే అసలు తెలంగాణ ఉద్యమమే లేదని గుర్తు చేశారు. పద్మశాలీల అభివృద్ధిలో భాగస్వామినవుతానంటూ సీఎం హామీ ఇవ్వడంతో సభా ప్రాంగణమంతా ఒక్క సారిగా చప్పట్లతో హోరెత్తింది. ఆశించిన దానికంటే అధిక సంఖ్యలో జనం రావడంతో పద్మశాలీ నేతల్లో నూతనోత్సాహం వచ్చింది.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

8లో..




## 24x7 అందుబాటులో ఉంటా

- నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్
- స్వాగతం పలికిన సిబ్బంది

8లో..




## అమ్మ భాషకు ఆదరణ

- సీబీఎస్ఈ ఐసీఎస్సీ స్కూల్స్ లో తెలుగు బోధన
- వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు

8లో..



## రేపు ములుగులో గవర్నర్ పర్యటన

- దత్తత గ్రామంలో పలు కార్యక్రమాలకు శ్రీకారం
- ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ దివాకర టీఎస్







# నేతన్నల మహాసభ సూపర్ హిట్

- పద్మశాలీ నేతల్లో నూతనోత్సాహం
- హోరెత్తించిన కులస్తులు
- ఆట, పాటలతో దద్దరిల్లిన ప్రాంగణం
- ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన నేతన్నలు
- ఆకట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రసంగం
- అభివృద్ధిలో భాగస్వామినవుతానంటూ సీఎం హామీ

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** పద్మశాలీలు ఆత్మగౌరవంలోనే కాదు.. త్యాగంలోనూ ముందుటారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. త్యాగానికి మారుపేరు పద్మశాలీలు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చెరగని ముద్ర కొండా లక్షణ్ బాపూజీది అని పేర్కొన్నారు. తెలంగాణ కోసం తన మంత్రి పదవిని, తన ఇంటిని సైతం వదులకున్న మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కీర్తించారు. పద్మశాలీ బిడ్డ ఆలె నరేంద్ర పోరాటం, త్యాగం లేకుంటే అసలు తెలంగాణ ఉద్యమమే లేదన్నారు. ఆయన ఆలె నరేంద్రగా కంటే టైగర్ నరేంద్రగానే సుపరిచితులని గుర్తు చేశారు. సిరిసిల్లలో కేటీఆర్ కు రాజకీయ భిక్ష పెట్టింది పద్మశాలీ బిడ్డలు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పద్మశాలీలకు పెద్ద పీట వేసిందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండాలక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి గౌరవించకుందామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇప్పటికే ఐఐహెచ్ టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుక పెట్టుకున్నామన్నారు. షోలాపూర్ లో మార్కేండయ భవన నిర్మాణానికి కోటి రూపాయలు ఇస్తున్నట్లు మహా సభ వేదిక సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారు. నేతన్నలకూ రూ. లక్షలోపు ఉన్న రుణాలను మాఫీ చేస్తామన్నారు. దీని ద్వారా ప్రభుత్వంపై రూ.33 కోట్ల భారం పడుతుందన్నారు. రాష్ట్రంలో రైతన్నలకు ఇచ్చినట్లే నేతన్నలకూ కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. రూ.600 కోట్లతో కోటి ముప్పై లక్షల చీరలకు ఆర్డర్ ఇచ్చామని గుర్తు చేశారు.

### మీ అభివృద్ధిలో భాగస్వామినవుతా..

పద్మశాలీ బిడ్డలకు రాజకీయంగా ఎదిగే శక్తి ఉందని, కాంగ్రెస్ పార్టీ తరపున వారికి అవకాశాలు కల్పిస్తామని మహా సభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి మాటిచ్చారు. మీ అభివృద్ధిలో భాగస్వామినవుతా.. మీకు ఏ అవసరం వచ్చినా అండగా నిలబడతానని పేర్కొన్నారు. పద్మశాలీలోని మేధావులు, రాజకీయ వేత్తల, ఐఏఎస్ లు ఒక వేదిక ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా, ఉద్యోగ పరంగా, రాజకీయంగా ఎదిగేందుకు ప్రణాళికలతో ముందుకు వెళితే వారికి తప్పకుండా కాంగ్రెస్ పార్టీ తరుపున, తెలంగాణ ప్రభుత్వం పరంగా ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. దేశంలోనే మొదటి సారి బీసీ కులగణను చేసి 56.33 శాతంగా బీసీలు ఉన్నట్లు లెక్క తేల్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన చెప్పారు. పద్మశాలీ బిడ్డ ఈరవత్రి అనిల్ కు నామిటేడెట్ పదవీ ఇచ్చామన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి 35 ఏళ్లు చేసిన సేవలను గుర్తించి రాపోలు ఆనంద భాస్కర్ ను రాజ్యసభ సభ్యుడిగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు.

### హోరెత్తిన మహాసభ..

హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఆదివారం పద్మశాలీలతో దద్దరిల్లింది. ఆటా, పాటలతో హోరెత్తింది. ఎగ్జిబిషన్ గ్రౌండ్ పద్మశాలి కులస్తులతో కిక్కిరిసిపోయింది. ఒంటి గంట ప్రాంతంలోనే వేదిక వద్ద ఏర్పాటు చేసిని కుర్చీలు కులస్తలతో నిండిపోయింది. తర్వాత వచ్చిన వారంత సభా ప్రాంగణంలో నిలపడాల్సి వచ్చింది. ఆశించిన దానికంటే అధిక సంఖ్యలో నేతన్నలు తరలి రావడంతో పద్మశాలి నేతల్లో ఆనందం వెల్లివిరిసింది. రాష్ట్రంలోని 33 జిల్లాలనుంచే కాకుండా చుట్టు పక్కల రాష్ట్రాలనుంచి కూడా పద్మశాలీలు స్వచ్ఛందంగా తరలి వచ్చిన సభ సక్సెస్ కు సహకరించారు. సభా ప్రాంగణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలన్నీ పద్మశాలీ కులస్తుల హోర్డింగులతో నిండిపోయాయి. జనసమీకరణకు ఒక్కో ప్రాంతంనుంచి ఒకరు లీడ్ తీసుకోవడంతోపాటు బస్సులు, ఇతర వాహనాలను ఏర్పాటు చేశారు.

















# మార్కండేయ దీక్షలపై ప్రచారం

- ఆసక్తిగా వివరాలు తెలుసుకున్న పలువురు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** హైదరాబాద్ నాంపల్లిలో నిర్వహించిన అఖిల భారత పద్మశాలి 17వ మహాసభలో పద్మకుల రత్న చిలుక నర్సప్ప మార్కండేయ దీక్షలపై వివరించి అందరినీ ఆకట్టుకున్నారు. మార్కండేయ చరిత్ర, మార్కండేయ దీక్షలతో కలుగు ఫలితాలను ఆయన సభా ముఖంగా వివరించారు. దీంతో రాష్ట్రంలోని పద్మశాలీలతోపాటు గుజరాత్, కర్ణాటక, పుదుచ్చేరి, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు నుంచి వచ్చిన వేలాది మంది పద్మశాలీలు మార్కండేయ దీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పద్మశాలీలు ఏ రాష్ట్రంలో ఉన్నప్పటికీ అందరూ ఒక్కటే అన్న భావనతో ముందుకు సాగాలని వివరించారు. రానున్న రోజుల్లో శ్రీ మార్కండేయ స్వామి రథయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రకటించారు. మార్కండేయ దీక్షలు తీసుకోవాలనుకునేవారు సెల్ నెంబర్ 89194 73941 లో సంప్రదించాలని సూచించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

➲ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

➲ గట్లకానిపర్తిలో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, శాయంపేట :** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకంటే ముందు ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్లు లేని అర్హులందరికీ ఇందిరమ్మ పథకంలో ఇళ్లు మంజూరు చేసి చేస్తామని చెప్పారు. ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులకు దశల వారీగా బిల్లులను అందించడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారు అయిన దొడ్డి జమున – శంకర్ లకు ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించగా, ఎమ్మెల్యే జీఎస్సార్ కు ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుడు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల పోస్టు కార్డు ఉద్యమం



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** తెలంగాణ ఉద్యమకారుల పోస్టు కార్డు ఉద్యమంలో భాగంగా మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు ఆడెపు రమేష్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపారు. ఈ సందర్భంగా గీసుకొండ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఆడెపు రమేష్ మాట్లాడుతూ నిజమైన తెలంగాణ ఉద్యమకారులను ఇంటెలిజెన్సీ వ్యవస్థ ద్వారా గుర్తించి ఉద్యమకారులకు రూ. 25 వేల గౌరవ వేతనాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. దశాబ్దాలుగా కేసీఆర్ ను భుజాన మోసి గద్దెనెక్కిస్తే ఉద్యమకారులను హీనంగా చూసినందుకు బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతయిందన్నారు. ఉద్యమకారులు ప్రాణాన్ని ప్రాణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నామని, జైలు శిక్షలు పడి ఆర్థికంగా చితికిపోయామన్నారు. తెలంగాణ ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పి కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఉద్యమకారులకు 250 గజాల స్థలం, గౌరవ వేతనంగా నెలకురూ. 25,000 ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మీద నిలబడితే ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలని, లేకుంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాధారపు శివకుమార్, మల్కా ప్రసాద్, బిల్లా రమేష్, రాధారపు మల్లికార్జున్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్ వాయిస్, చిట్యాల :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ చదువుకున్న పూర్వ విద్యార్థులు 1998-1999 కు చెందిన విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా తాము చదువుకున్న పాఠశాలలో సెలబ్రేషన్ ఏర్పాటు చేసుకొని తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. 26 సంవత్సరాల క్రితం చదువుకున్నటువంటి పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గురువులు రాజయ్య, రామ్మోహన్, భిక్షపతి, ఐలయ్య, సోమేశ్వర్, మురళీధర్ హాజరయ్యారు. తాము చదువుకున్న పాఠశాలలో తమ మధురానుభూతులను, తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారి నుంచి దూరమైన విద్యార్థులకు, గురువుల ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో తమతో చదువుకున్నవిద్యార్థులకు, వారికి విద్య నేర్పిన గురువులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తాటిపెల్లి శ్రీనివాస్, రాంబాబు, విజేందర్, శ్రీనివాస్, నరేందర్, దశరథం, రాజు సతీష్ కుమార్, శ్రీధర్, మహేందర్, యుగంధర్, సుమలత, స్రవంతి, శ్రీవిద్య, ధనలక్ష్మి, మమత, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టండి

● ప్రభుత్వం వెంటనే గెజిట్ విడుదల చేయాలి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** సర్వాయి పాపన్న జనగామ జిల్లా సాధన కోసం ఈ నెల 21న ఉదయం 10 గంటలకు జనగామ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద దీక్ష కోసం రఘునాథపల్లి మండల కేంద్రంలో సన్నాహక సదస్సు మాజీ ఎంపీపీ ఎర్రోల్ల కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన వాగ్ధానం మేరకు జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ప్రభుత్వం గెజిట్ విడుదల చేయలని జనగామ కలెక్టర్ ఆఫీస్ వద్ద ఒక్క రోజు దీక్ష కోసం సన్నాహక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్నీ వర్గాల ప్రజలు కుల,మతాలకతీంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని మురహరి గౌడ్, కొప్పుల రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గలోని శాంతినగర్ మెయిన్ రోడ్డు పనులకు 20 డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, కాంట్రాక్టర్ లక్ష్మణ్ పెండ్యాల, కొమరయ్య, స్వరాజ్ శేఖర్, బిల్ల శివ, ప్రశాంత్, వంశీ, బూర నటరాజ్, లక్ష్మీనారాయణ, చిరంజీవి, దేవుని రవి, మార్త ఆంజనేయులు, తోట బాలరాజు, సారంగపాణి, ప్రకాష్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆలయ ఉత్సవ కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా జిట్టే వీరస్వామి యాదవ్



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** ఖిలా షాపురం గ్రామంలో త్వరలో జరగబోయే దుర్గమ్మ, ఎల్లమ్మ పండుగలపై దుర్గమ్మ ఆలయం వద్ద సోమవారం సమావేశం నిర్వహించారు. పండుగను ఉద్దేశించి ఆలయ ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. దుర్గమ్మ, ఎల్లమ్మ పండగ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా జిట్టే వీరస్వామి యాదవ్, గౌరవ అధ్యక్షుడిగా ముప్పిడి శ్రీధర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా దండుగుల.రాజు, కాయితాల కుమార్, జీడికంటి రాజు కుమార్, ప్రధాన కార్యదర్శిగా గజ్జి వీరవజ్రయ్య, సహాయ కార్యదర్శిగా అంగిరేకుల సారయ్య, బండమీది వెంకన్న, కోశాధికారి తాడురి సత్తయ్య, సలహా కమిటీ సభ్యులు నక్క శంకరయ్య, భూషెట్టి కుమార్, శివరాత్రి కొమురయ్య, దొంగ మహిపాల్ రెడ్డి, కావటి యాదగిరి, కాయితాల ఉప్పలయ్య, కోడిదేటి సిద్దయ్య, బాల్నే రాజయ్య, కెంసారపు వెంకటయ్య, రాపాక నాగరాజు, చెవ్వ.శ్రీనివాస్ (డీలర్) ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులుగా ఎన్నుకయ్యారు.

# వైకుంఠ ధామం నిర్మించండి

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని 66 వ డివిజన్ (హసన్ పర్తి)లో వైకుంఠ ధామం లేదని, వెంటనే తమ డివిజన్ లో వైకుంఠ ధామానికి నిధులు మంజూరు చేసి నిర్మించాలని స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్ సోమవారం మున్సిపల్ కమిషనర్ తానాజీ వాకడే ను కలిసి వినతి పత్రం అందజేశారు. చాలా సార్లు జనరల్ బాడీ మీటింగ్ లో కూడా ప్రస్తావించగా దానికి మోక్షం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చపేశారు. గతంలో నిధులు కేటాయించి. .ఇప్పుడు నిధులు లేవని అధికారులు చెబుతున్నారని మండిపడ్డారు.

# రంయ్యాల శ్రీధరాచార్యులకు అవార్డు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లాలోని పోచమ్మ మైదానం ఎల్ బీ నగర్ లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలీలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ రంయ్యాల శ్రీధరాచార్యులను టెలివి-9 చేతన బ్రాడ్ కాస్టింగ్ నెట్ వర్క్ ప్రైవేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజి మహరాజ్(సీఎస్ఎం) 9 టీవీ పదిహేనవ వార్షికోత్సవం పురస్కరించుకొని బిర్లా ప్లానిటోరియంలోని భాస్కర్ ఆడిటోరియం హాల్ లో జరిగిన కార్యక్రమంలో విద్యా, సాంస్కృతిక, క్రీడా, సామాజిక రంగాల్లో అందించిన సేవలకు గాను భారత్ కళా గౌరవ్ పురస్కార్ అవార్డుతో సత్కరించింది. ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ ముఖ్య అతిధిగా హాజరుయ్యారు. ఈ కార్యక్రమంలో టెలివి-9 చేతనబ్రాడ్ కాస్టింగ్ నెట్ వర్క్ ప్రైవేటు ఓనర్ సీఈఓ, చీఫ్ ఎడిటర్ సత్యనారాయణ జాదవ్, ఓనర్, ఎండీ ప్రియాంక జాదవ్, భజరంగ్ దళ్ అధ్యక్షులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రంగాలలో సమాజానికి విశేష సేవలందిస్తున్న దాదాపు ముప్పై మందికి అవార్డులు అందించి సత్కరించింది. అదే విధంగా జాతీయ వ్యాప్తంగా వివిధ రంగాలలో సేవలందిస్తున్న మహిళలకు అవార్డులు అందించారు.

# ఫిర్యాదులు రాగానే స్పందించాలి

**స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి**

**ఉదయం 5 గంటలకే ఆకస్మిక తనిఖీ**




**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి సోమవారం ఉదయం 5 గంటలకే స్థానిక డివిజన్ లో ఆకస్మాత్తుగా పర్యటించారు. మున్సిపల్ సిబ్బంది, కార్మికులకు డివిజన్ లో ఎలాంటి డ్రైనేజీ, రోడ్డు ఊడ్చడం, చెత్త సేకరించడం వంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు రాకుండా శుభ్రంగా ఉంచాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు రాగానే సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. తాను ఇక నుంచి ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచే పర్యటిస్తానన్నారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. సిబ్బంది గైర్హాజర్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో ఎస్సై మున్సిపల్ జవాన్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వన్నాలకు బండా ప్రకాశ్ పరామర్శ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల సతీ వియోగం కలిగిన వర్ధన్నపేట మాజీ శాసన సభ్యుడు వన్నాల శ్రీరాములును తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ సోమవారం పరామర్శించారు. స్వర్గీయ వన్నాల విజయలక్ష్మి హఠాన్మరణం గురించి బండా ప్రకాష్ ముదిరాజ్ అడిగి తెలుసుకున్నారు. కీ॥శే॥వన్నాల విజయలక్ష్మి మరణం పట్ల బండా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దివంగత వన్నాల విజయలక్ష్మి @ వేముల విజయ లక్ష్మి చిత్రపటానికి డా.బండా ప్రకాష్ ముదిరాజ్ పూలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. వన్నాల శ్రీరాములు అతని కుమారులు డాక్టర్ వన్నాల వెంకట రమణ, వన్నాల అరవింద్ కుమార్, వన్నాల రాకేష్ కన్నాలకు సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రముఖ న్యాయవాది దాసరి ప్రేమ్ సాగర్, వాసు, ఈగ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక ఏవీవీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సోమవారం పరీక్షా ప్యాడులు, జామెట్రీ బాక్స్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఏవీవీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి (పదవ తరగతి 1986 బ్యాచ్) రాజేశ్వర్ రావు తన జీవితంలో ఇప్పటి వరకు 132 సార్లు మన వరంగల్ లోని ఎంజీఎం బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసి ఎంతో మందికి ప్రాణదానం చేయడమే కాకుండా తాను చదువుకున్న పాఠశాలకు ఏదో విధంగా తన సహాయ సహకారాలను అందించాలనే సంకల్పంతో ప్రస్తుతం ఆంగ్ల మాధ్యమంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడు లను, జామెంట్రీ బాక్స్ లను బహూకరించారు. వారి దాతృత్వానికి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పక్షాన వారికి పాఠశాల ప్రిన్సిపాల్ అబ్బాడి భుజేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీ తాళ్లపల్లి వాసుదేవులు, ఉపాధ్యాయులు సంధ్యారాణి, నవీన్, భాగ్యలక్ష్మి, రమాదేవి, భాస్కర్, సురేష్, మహేందర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి ముందు అందరూ సమానులే

**➲ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి**



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** దేవుడి ముందు అందరూ సమానులేనని.. భగవంతుడు అందరినీ సమాన దృష్టితో చూస్తాడని సమతామూర్తి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు అనంతాద్రి స్వయంభూ శ్రీ జగన్నాథ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉత్సవ విగ్రహాలు, రథానికి సంప్రోక్షణ గావించారు. అనంతరం భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. భగవంతుడిని అంకితభావంతో పూజించినప్పుడే



ఆయన అనుగ్రహం భక్తులకు తప్పక లభిస్తుందని , మాధవ సేవయే మానవ సేవగా సర్వ ప్రాణి సేవా చేయాలని, ప్రకృతిని విధ్వంసం చేయరాదని సూచించారు. దేవాలయాలు, పాఠశాల తరగతి గదులు విజ్ఞాన కేంద్రాలకు, దేవాలయాలకు భక్తులు రావడం వల్ల ఆధ్యాత్మిక విషయాలతో పాటు, విజ్ఞానం వికసిస్తుందన్నారు. వేయి ఏండ్ల కిందటనే సమానత్వాన్ని చాటిన జగద్గురు శ్రీ రామానుజాచార్యుల బోధనలు స్ఫూర్తి ధాయకమన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు చక్రదరాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండల కేంద్రంలో మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సురేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేయడం జరిగింది. ఈ దీక్షను ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో నాయకులు బొడ్డు దయాకర్ మాదిగ పూలమాలలు వేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. ఆగస్టు 1న నిండు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపడతామని, అదేవిధంగా గతంలో జారీ చేసిన ఉద్యోగాలకు ఆర్డినెన్స్ జారీ చేసి ఆ ఉద్యోగాల్లో కూడా ఎస్సీ వర్గీకరణ అమలయ్యే విధంగా చూస్తానని మాట ఇవ్వడం జరిగింది. కానీ, ఇచ్చిన మాటను తుంగలో తొక్కుతూ టీచర్ పోస్టులు భర్తీ చేశారు. అదేవిధంగా మళ్లీ గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ త్రీతో పాటు ఇంకా వేరే ఉద్యోగాలు భర్తీ చేయడానికి ఆగమేఘాల మీద ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా వర్గీకరణ జరిగిన తర్వాతనే ఆ ఉద్యోగాలు భర్తీ చేయాలని లేకుంటే జరిగే నష్టానికి పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు కోయ్యడ మల్లేష్ మాదిగ, జేరిపోతుల సుధాకర్ మాదిగ, తాల్లపల్లి కుమార్ తిప్పారపు రవీందర్, జేరిపోతుల మహేందర్, తోకల విజయ, ఇల్లందుల పరశురాములు, పార్నంది వెంకటస్వామి, బిర్రు మధు, మచ్చ అబ్బయ్య, మారపాక రఘువంషి, ఆరూరి దయాకర్, కట్కూరి యాదగిరి, ద్యావర భిక్షపతి, జేరిపోతుల మహేష్, అరురి మధు, జేరిపోతుల సతీష్, శ్యామ్, మచ్చ అశోక్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సుకు భారతీయ జవాన్ కిసాన్ పార్టీ పోరాటం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజా శ్రేయస్సు కోసం ఏర్పడిన పార్టీ భారతీయ జవాన్ కిసాన్ పార్టీ అని భారతీయ జవాన్ కిసాన్, పార్టీ నేషనల్ కోఆర్డినేటర్ సుదర్శన్ మోహన్ రావు అన్నారు. హనుమకొండ జిల్లా భారతీయ జవాన్ కిసాన్ పార్టీ ఆధ్వర్యంలో గ్రీన్ స్క్వేర్ ప్లాజా రామప్ప అకాడమీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా భారతీయ జవాన్ కిసాన్, పార్టీ నేషనల్ కోఆర్డినేటర్ సుదర్శన్ మోహన్ రావు మాట్లాడుతూ దేశంలో జవాన్లు ఎంతమంది ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రిటైర్డ్ జవానులు ఈ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఈ పార్టీ ముఖ్య ఉద్దేశం ఉచిత విద్య, ఉచిత వైద్యం ,యువకులకు ఉపాధి, కల్పన ప్రైవేటు ఎంప్లాయిస్ వాళ్లకు జీవనోపాధి కల్పించడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ రాజేశ్వరరావు, రాజు ,నారాయణరెడ్డి, కొమురయ్య, భిక్షపతి, రాజేశ్వరరావు, పద్మ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను అందరికీ అందేలా చూస్తాం

**➲ మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ**

**వరంగల్ వాయిస్, పరకాల :** కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అందరికీ అందేలా చూస్తామని పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపల్ లోని రెండు వార్డులు 13వ వార్డు బొచ్చు శ్రీధర్, 14వ వార్డు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మార్క ఉమా రఘుపతి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను ప్రజలకు అందరికీ అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు ఎండి రంజాన్ ఆలీ,



చిన్నాల గోనాథ్, ఒంటేరు రామ్మూర్తి, చందుపట్ల రాఘవరెడ్డి, దుబాసి వెంకటస్వామి, మడికొండ శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, మడికొండ సంపత్ కుమార్, పంచగిరి జయమ్మ, బండి సదానందం గౌడ్, కాంగ్రెస్ పార్టీ పోరండ్ల వేణు, ఒంటేరు శ్రావణ్, ఎండి ఆలీ, ఎండి హాజీ, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించాలి

## ● కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, లతో కలసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశా, నిర్దేశం చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, డీసీఓ వెంకటేశ్వర్లు, సీపీఓ సుబ్బారావు, డీఈఓ ఏ. రవీందర్ రెడ్డి, ఏడీ సర్వే ల్యాండ్ నరసింహమూర్తి, డీడీ సురేష్ గ్రౌండ్ వాటర్, డీపీఓ హరిప్రసాద్, డీఎం కృష్ణవేణి, వెల్ఫేర్ అధికారిణి ధనమ్మ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దేశి రామ్ నాయక్, జీఎం ఇండస్ట్రీస్ సత్యనారాయణ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కివిలో తల్లిదండ్రులకు అవగాహన సదస్సు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** నేటి సమాజంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,పాఠశాల పోషించాల్సిన పాత్ర గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు హ్యాపీ పేరెంట్స్.. హ్యాపీ కిడ్స్ అవగాహన సదస్సును సోమవారం ఎస్ఆర్ఆర్ తోటలోని దుర్గా గార్డెన్స్ లో నిర్వహించారు. సుమారు 400 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సైకాలజిస్ట్, బిజినెస్ కోచ్ అయిన రమేష్ దడిగల ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. తల్లిదండ్రులు వారు పోషించాల్సినటువంటి పాత్ర విద్యార్థుల పట్ల వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎలాంటి దురాలవాట్లకు లోను కాకుండా, ఇంటి వద్ద బయట ఎలా మనం వారిపై శ్రద్ధ తీసుకోవాలని, వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజిని, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపు




**వరంగల్ వాయిస్, జనగామ :** మరణానంతరం నేత్రదానం చేసి ఇరువురు అందులకు చూపు ప్రసాదించిన గూడూరు ప్రేమలత దేవి ధన్యజీవి అని లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ అధ్యక్షుడు లయన్ డా.పి. నాగేశ్వర్ రావు అన్నారు. జనగామ పట్టణానికి చెందిన దివంగత విశ్రాంత ఉపాధ్యాయుడు గూడూరు విద్యాసాగర్ రావు సతీమణి గూడూరు ప్రేమలత ఇటీవల మరణించగా ఆబాద్ క్లబ్ సభ్యుల ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల అనుమతితో నేత్రదానం చేసి ఇరువురికి చూపు కల్పించడంలో సహకరించిన ప్రేమలతా దేవి కుమారులు మురళీమోహన్, మదన్మోహన్, విష్ణుమోహన్ లను అభినందిస్తూ రామయమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంక్ వారు ఇచ్చిన ధృవ పత్రాలను డా.నాగేశ్వర్ రావు సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. 12న జరిగే సంస్మరణ సభలో బంధు మిత్రులు పాల్గొని మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆమె కుమారులు విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్సీలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అవకాశమిచ్చిన పార్టీలకు ధన్యవాదాలు

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా కాంగ్రెస్ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ లకు అవకాశం కల్పించిన కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ పార్టీల నాయకత్వానికి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం , దాసోజు శ్రవణ్లకు వెంకట్రాములు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# పోలీస్ స్టేషన్‌లో ఐఫోన్ అప్పగింత



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గంపేట వద్దగల షాపులో ఐఫోన్ పెట్టి మర్చిపోయిన సంఘటన చోటుచేసుకుంది. సెల్ ఫోన్ బాధితుడు దశరథ్ కుమార్ ఫిర్యాదు మేరకు సెల్ ఫోన్ జాడ కోసం విచారించి సెల్ ఫోన్ ట్రేస్ చేసి సిగ్నల్ ఆధారంగా పట్టుకొని బాధితుడు దశరథ్ కుమార్ అందజేసినట్లు సీఐ సంతోష్ కుమార్ తెలియజేశారు. లక్ష రూపాయల విలువ గల సెల్ ఫోన్ కనుగొనడంలో కీలకంగా వ్యవహరించిన హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి, హనుమకొండ హెడ్ క్వార్టర్ ఐటీ కోర్ సిబ్బంది సల్మాన్ లను సీఐ అభినందించారు

# బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం



**వరంగల్ వాయిస్, బచ్చన్నపేట :** మండలంలోని తమ్మడపల్లి గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవానికి కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చేవెళ్ల సంపత్, కురుమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు కంచ రాములు హాజరయ్యారు. కురుమ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఒగ్గు రవికుమార్, కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్, కురుమ యువజన సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు చేవెల్లి మధు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడికి జన్మదిన శుభాకాంక్షలు



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ ఉద్యమకారుడు రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు నాగూర్ల సంతోష్ రావు, రైతు నాయకులు వరికెల కిషన్ రావు, మాజీ సర్పంచులు తిప్పర్తి సాంబ రెడ్డి, కానుగుల బంగారు బాబు, వంగ కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ నాగుర్ల ధర్మారావు, నాయకులు బైరెడ్డి రాజిరెడ్డి, నాగూర్ల రాజీరు, భాషపోయిన కొమురయ్య, వంగ ఐలయ్య, వర్ణం శ్రీధర్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్, పాడి చందర్ రెడ్డి, ఎర్రబాటి వెంకటేశ్వర్లు, కోడేపాక మొగిలి, సురావు కిషన్ రావు, శివరావు, బాపూరావు, మోర్తల దేవేందర్, మోకిడి రాజన్న, జుంక జువ్వ పోషాలు, వరికెల రాజు, కోడేపాక సారయ్య, కిన్నెర ఐలయ్య, భోగం భిక్షపతి, తలగంప స్వామి, బాసిడి బాపూరావు, సురావు దివాకర్, తలగంప నరేష్, సురావు శ్రీనివాస్, అందాపురం యుగంధర్, హింగె రాజేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల నియోజకవర్గానికి కేటాయించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా సోమవారం నడికూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహాల్ రావు, సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి, గోల్కొండ సదానందం, మాజీ జడ్పీటీసీ పాడి కల్పనాదేవి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగరపు సాంబయ్య, ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం, రావుల సురేష్, జిల్ల శ్రీనివాస్, బోట్ల అనిల్, దుప్పటి రాజయ్య, రవి, రమేష్, సూరయ్య, శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదే శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో..

**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కమలాపూర్ రమేష్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ల ఏర్పాటుకు చేయడం రాష్ట్రవ్యాప్తంగా 55పాఠశాలలకు 11వేల కోట్ల నిధులను కేటాయిస్తూ జీవో జారీ చేయడం హర్షించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, గౌడ్ మాజీ జడ్పీటీసీ కక్కర్ల రాధిక రాజు, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు మాజీ పీఎస్ ఈఎస్ చైర్మన్ ఏడుకొండ రవీందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, మండల ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ రమేష్, మాజీ సర్పంచ్, కంచ రవికుమార్, మండల యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఖాజా, వివిధ గ్రామాలకు గ్రామ పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలో సావిత్రి పూలే వర్ధంతి



**వరంగల్ వాయిస్, చిట్యాల :** మండలంలోని నవాబుపేట అంగన్వాడీ కేంద్రంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి సూపర్ వైజర్ జయప్రద పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రాజేశ్వరి ,వెంకటరమణ, శారద,స్కూల్ టీచర్స్ కిరణ్, ఆదర్శ, పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే

## ➲ పాస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్

**వరంగల్ వాయిస్, కేయూ :** విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ పూలే ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విగ్రహాలకు డాక్టర్ మల్లేశ్వర్ పూలమాల వేసి మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. పీడిత ప్రజలకు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అన్నారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన మహనీయురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేయూ బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్, పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, కేయూ రిటైర్డ్



అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆచార్య వడ్డే రవీందర్, ఉపాధ్యక్షులు ఎర్రగట్టు స్వామి, ఆచార్యకే పద్మలత, పాస్ జిల్లా నాయకులు, డాక్టర్ జగన్, డాక్టర్ దాడబోయిన శ్రీకాంత్, డాక్టర్ వంగల సుధాకర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# సావిత్రి పూలే ఆశయాల సాధనకై పోరాడాలి

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘసంస్కర్త సావిత్రిబాయిపూలే సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని వారి ఆశయాల సాధనకు అంకిత భావంతోపోరాడాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా పోచమ్మ మైదాన్ సెంటర్లో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ భర్త జ్యోతిరావు పూలే సహకారంతో 1847లో పూణేలో శూద్ర కులాల బాలికల కోసం మొట్టమొదటి పాఠశాల ఏర్పాటు చేసి విద్యా బుద్ధులు నేర్పారన్నారు. పూలే జీవితాన్ని స్పూర్తిగా తీసుకొని సమాజంలోని రుగ్మతలపై పోరాడేందుకు దీక్షతో కృషి చేయాలని అన్ని వర్గాల ప్రజలకు వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు వలభోజు వెంకన్న, సీపీఐ మండల కార్యదర్శి బుస్సా రవీందర్, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు మేడిది అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు పరికిరాల రమేష్, బచ్చల స్వప్న, సీహెచ్ భాగ్యలక్ష్మి, యార మల్లయ్య, కె.చందు, యల్.దస్రు, సుకన్య, మాధవి, కరుణాకర్ పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్, పరకాల :** ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణలో భాగంగా చేపట్టిన సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని పరకాల డివిజన్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులందరూ విజయవంతం చేయాలని పరకాల ప్రెస్ క్లబ్ మాజీ కన్వీనర్ దాసరి రమేష్ కోరారు. శుక్రవారం పరకాల ప్రెస్ క్లబ్ లో సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కన్వీనర్ దాసరి రమేష్ మాట్లాడుతూ అనివార్య కారణాలతో చాలాకాలం వాయిదా పడుతూ వస్తున్న పరకాల ప్రెస్ క్లబ్ ఎన్నికలను ఈ ఏడాది మార్చి మాసం లోపు పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కాబట్టి, ఎన్నికల నిర్వహణ కమిటీ సూచించిన నిబంధన ప్రకారం దరఖాస్తు ఫారంకు అక్రిడేషన్ లేదా ఐడీ కార్డు, మూడు సంవత్సరాల అనుభవంకు సంబంధిత జిరాక్సులను జతచేసి ప్రెస్ క్లబ్ లో రశీదు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఆర్.ఎన్ రాములు, చొల్లేటి సునెందర్, కానుగంటి కరుణాకర్, రాజ్ కుమార్, బొజ్జం చొక్కా రావు, పాషా, తిరుపతి, బాలరాజు, వేణు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పరశురాంపల్లిని ఖాళీ చేయించాలి



**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలోని పరుశురాంపల్లిని కేటీకే ఓసీ–3 కాలుష్య, ధ్వని పేలుళ్ల పీడిత గ్రామంగా గుర్తించి గ్రామాన్ని వెంటనే ఖాళీ చేయించి వేరేచోట పునరావాసం కలిగించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం గ్రామస్తులు గ్రామంలో ధర్నా చేశారు. గ్రామానికి సమీపంగా ఓసీ త్రీ ఏర్పాటు చేయడంతో నిత్యం బ్లాస్టింగ్ లతో పునాదులు కదులుతున్నాయని తద్వారా ధ్వని వాతావరణ కాలుష్యానికి తామంతా తట్టుకోలేకపోతున్నామని తీవ్ర అనారోగ్యాలకు గురి అవుతున్నామని, గతంలో మాధవరావుపల్లిని తరలించిన రీతిగా తామ పరుశురాంపల్లిని కూడా నిర్వాసిత గ్రామంగా గుర్తించి వేరే చోటకు తరలించి మౌలిక సదుపాయాలతో తమకు అక్కడ శాశ్వత నివాసాన్ని ఏర్పరచాలని డిమాండ్ చేస్తూ సింగరేణి అధికారులకు గ్రామస్తులు మెమోరాండం సమర్పించారు.

# క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పూలే

## డీబీఎఫ్ నేత చుంచు రాజేందర్

**వరంగల్ వాయిస్, దామెర :** దేశంలోని నిమ్న జాతి వర్గాలకు విద్య నందించాలనే లక్ష్యంతో తన భర్త మహాత్మా జ్యోతి రావ్ పూలే అడుగు జాడల్లో నడుస్తూ, ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ పేద వర్గాలకు విద్యనందించిన గొప్ప త్యాగమూర్తి మాత సావిత్రి బాయి పూలే అని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ కొనియాడారు.

సోమవారం దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలైన హక్కుదారులతో పనివద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాలతో పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అడుగడుగున ఉల్లంఘిస్తూ చట్టాన్ని కూలీలకు దక్కకుండా కుట్రలు చేస్తుందన్నారు. ఉపాధి హామీని రక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కూలీలకు ఆర్థిక సంవత్సరంలో 200 రోజుల పనిని కల్పించాలని, రోజుకు 600 రూపాయల వేతనాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యకు 15 శాతం నిధులను రానున్న అసెంబ్లీ సమావేశాలలో బడ్జెట్ లో కేటాయించాలని, ఈ నెల 12న హనుమకొండలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కర్ణాకర్, కీర్తన, మరియా, చంద్రయ్య, రవి, గోపాల్, కిరణ్, సులోచన ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# విద్యుత్ అధికారుల పొలం బాట



**వరంగల్ వాయిస్, దామెర :** రైతులకు మెరుగైన, ఉత్తమమైన సేవలు అందించడంలో భాగంగా విద్యుత్ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కారించే కార్యక్రమం "విద్యుత్ అధికారుల పొలం బాట" అని హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజినీర్ సామ్య నాయక్ పేర్కొన్నారు. దామెర మండల పరిధిలో ఇప్పటి వరకు పొలంబాట కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఇందులో 62 వంగిన స్తంభాలు, 220 స్పాన్స్ లూజ్ లైన్లు , 300 మధ్య స్తంభాలు ఏర్పాటు చేశామని డీఈ చెప్పారు. ట్రాన్స్ ఫార్మర్ల ఫెల్యూర్లు కాకుండా సరిగ్గా ఎర్తింగ్ ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహనా కల్పిస్తున్నామని, కెపాసిటర్లు అమర్చడం ద్వారా మోటార్లు మరింత కాలం మన్నికగా ఉండేందుకు దోహద పడుతాయన్నారు. లో వోల్టేజ్ సమస్య ఉండదన్నారు. ఆటో స్టార్టర్లు కూడా తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం చేసి చైతన్యం కలప్పిస్తున్నామని వివరించారు . ఈ కార్యక్రమంలో పరకాల సబ్ డివిజన్ ఏడీఈ జే.దేవేందర్, స్థానిక దామెర మండల ఏఈ గుర్రం రమేష్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# 18న యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు

## ➲ కరపత్రాల ఆవిష్కరణ

**వరంగల్ వాయిస్, కేయూ :** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదాను వ్యతిరేకిస్తూ పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో మార్చి 18న "యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు" నిర్వహిస్తున్నామని పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు తెలిపారు. సోమవారం పీడీఎస్ యూ కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నల్లో యూజీసీ నూతన ముసాయిదా రూపొందించి, భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలో పొందుపరిచిన విద్యారంగాన్ని తన గుప్పెట్లోకి తీసుకొని విద్యా రంగాన్ని పూర్తిగా కాషాయీకరించడమే కాకుండా ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పగించే కుట్రలకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని, వైస్ ఛాన్సలర్ల నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వల హక్కులను కాలరాసే యూజీసీ నూతన ముసాయిదాను రద్దు చేస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత 13 సంవత్సరాలుగా యూనివర్సిటీలో శాశ్వత ప్రతిపాదికన టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విశ్వవిద్యాలయాల విద్యా




వ్యవస్థ నిర్వహణ అగమ్య గోచరంగా తయారైందన్నారు. నాణ్యమైన బోధన, పరిశోధనల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయించకపోవడంతో విశ్వవిద్యాలయాలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయి మూసివేత దిశగా పయనిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి 18న కేయూలో నిర్వహించే యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సుకు కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై.వెంకయ్య, దేశంలోని వివిధ యూనివర్సిటీ విద్యార్థుల ప్రతినిధులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు విద్యార్థులు, అధ్యాపకులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బి.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.కావ్య, రాష్ట్ర నాయకురాలు పి.అనూష, నాయకులు గణేష్, యాదగిరి, పెరియార్, సౌమ్య, సాధన, శ్రీజ, చారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



- 30 సెకండ్ల ఆపరేషన్ తో రికార్డు
- వైద్యుడిగా విశిష్ట సేవలు
- వైద్య వృత్తితో పాటు సేవా కార్యక్రమాలు
- 16 సార్లు బెస్ట్ డాక్టర్ అవార్డులు



గడ్డం కేశవమూర్తి

# సద్గుణవంతుడు

# డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు

**వైద్య రంగంలో సవాళ్లను స్వీకరించే వ్యక్తిత్వం.. సాంప్రదాయాల్ని గౌరవించే మనస్తత్వం.. దాపరికాల్లేని ముక్కుసూటి వ్యవహారం.. ఇది జనగామ జిల్లా ప్రధాన వైద్యశాల సూపరింటెండెంట్, టీవీవీపీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు శైలి. శాంతి, సహనం, నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం. ఆయన జీవితం, ఆలోచనలు, కష్టపడే తత్వం ఇతరులకు స్ఫూర్తిదాయకం. తండ్రి చూపిన బాటలో నడుస్తూ, పేదల డాక్టర్ గా ప్రసిద్ధి పొందారు. ఉదయం లేచింది మొదలు సూర్యాస్తమయం వరకు పేదలకు వైద్య సేవలు అందిస్తూ సద్గుణవంతుడిగా పేరు గడించారు.**

## కుటుంబ నేపథ్యం..

పగిడిపాటి సుగుణాకర్ రాజు 1967 జూలై 4న జనగామ జిల్లా ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన ఎలిజబెత్, కిషన్ రావు దంపతులకు జన్మించారు. తండ్రి ఉపాధ్యాయుడు కావడంతో పలు ప్రాంతాలు తిరిగి తుదకు జనగామలో స్థిరపడ్డారు. ఆయనకు అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు ఉన్నారు. 1991 జులై 15న బీఏఎంఎస్ డాక్టర్ పసునూరి సుధను సుగుణాకర్ రాజు వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. కూతురు తేజశ్రీ అమెరికాలో రెండు డిగ్రీలు పూర్తి చేసి కొంతకాలం ఉద్యోగం చేసిన పిదప ఇండియాకు వచ్చి హైదరాబాదులో రెస్టారెంట్ కంపెనీ స్థాపించారు. కుమారుడు అర్జున్ వంశీ బీటెక్ పూర్తి చేసి ప్రస్తుతం విశాఖపట్నంలో ఐఐఎం చదువుతున్నారు.

## బాల్యం.. విద్యాభ్యాసం

విద్యార్థి జీవితం.. నాపై ఎంతో ప్రభావం చూపింది. అక్కడి వాతావరణం, ఉపాధ్యాయులు, మిత్రుల కలయిక.. ఇవన్నీ ఒక పద్ధతి ప్రకారం నడిచేలా చేశాయి. జనగామ జిల్లా ఖిలా షాపూర్ లో మాది క్రిస్టియన్ సాంప్రదాయ కుటుంబం. మా నాన్న కిషన్ రావు ప్రభుత్వ టీచరుగా పనిచేయడం వల్ల మాకు క్రమశిక్షణ అలవాటు చేశాయి. కాలేజీ వాతావరణం కూడా ఎంతో క్రమశిక్షణ ఉండేది. ప్రాథమిక విద్య ఖమ్మం జిల్లా మధిర, జనగామ జిల్లా నర్మెట మండలం ఆగాపేట పాఠశాలలో కొనసాగింది. జనగామలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివాను. ఎంసెట్ లో 150 మార్కులకు గాను 130 సాధించి మొదటి ప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీటు సాధించాను. వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో 1984–1990లో వైద్య విద్య పూర్తి చేశాను. ఆ తర్వాత ఆరు నెలలు ఎంజీఎం ఆసుపత్రిలో పీడియాట్రిక్స్ లో సీనియర్ హౌస్ సర్జన్సీ చేశాను. నా తర్వాత మా అన్నయ్య కరుణాకర్ రాజు కూడా ఎంబీబీఎస్ సీటు సాధించారు. తమ్ముడు భువన్ సుందర్ రాజ్ బీటెక్ పూర్తి చేసి ఎమ్మెస్ కోసం అమెరికా వెళ్లాడు. నా తండ్రి చూపిన బాటలో పయనిస్తూ పేదలకు వైద్య సేవలు అందిస్తున్నాను.

## పేదల వైద్యుడిగా...

డాక్టర్ సుగుణాకర్ రాజు ఎంబీబీఎస్ పూర్తికాగానే అమెరికా వెళ్లేందుకు శతవిధాల ప్రయత్నించాడు. ఆయన వీసా రిజెక్ట్ కావడంతో పురిటిగడ్డలోనే పేదలకు వైద్యం అందించాలని నిర్ణయించుకున్నారు. 1991లో జనగామలో పిల్లల వైద్యులు డాక్టర్ మల్లేశంకు చెందిన మానస పిల్లల ఆసుపత్రిలో తొలుత కన్సల్టెంట్ గా సేవలు అందించడం ప్రారంభించారు. 20 రూపాయల ఫీజుతో ప్రతిరోజు వంద, రెండు వందల మంది పేషంట్లను చూసే స్థాయికి చేరారు. ఈ క్రమంలోనే ఆయన సతీమణి డాక్టర్ సుధతో కలిసి స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో కోటి రత్న నర్సింగ్ హోమ్ ను ప్రారంభించారు. ఒక్కో రోజు ఎనిమిది నుంచి పది ఆపరేషన్లు చేయడంతో పాటు హై రిస్క్ ఉన్నప్పటికీ నార్మల్ డెలివరీలు చేశారు. తమ సొంత ఆసుపత్రిలో పేద రోగులు విద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. జనగామ, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాల్లో వేలాది సిజేరియన్ ఆపరేషన్లు చేసి రికార్డ్ సృష్టించారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం ఓ వరమని, వైద్యవృత్తితో పాటు సేవా కార్యక్రమాలు చేపడుతూ డాక్టర్ సుగుణాకర్ రాజు దంపతులు ఆదర్శంగా నిలిచారు. కొవిడ్ విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం పనంగా పెట్టి చాలామందిని కాపాడారు. అలాగే కొవిడ్ మహమ్మారితో చనిపోయిన 180 కుటుంబాలకు ఆయన దహన సంస్కారాలు చేయించారు. బాధితులకు తోపుడు బండ్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సంచార జాతులకు 5 లక్షల రూపాయలతో సులబ్ కాంప్లెక్స్ ను నిర్మించారు. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గా, తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) జనగామ జిల్లా చైర్మన్ గా డాక్టర్ సుగుణాకర్ రాజు సేవలందిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో పుష్కర కాలం పాటు డాక్టర్స్ అసోసియేషన్ (జాక్ ) చైర్మన్ గా పోరాటాలు నిర్వహించారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లో కీలకంగా పని చేశారు. ఐఎంఏ జనగామ జిల్లా అధ్యక్షుడిగా సేవలందించారు. స్టేట్ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.












## ఉద్యోగ ప్రస్థానం..

ప్రైవేట్ ఆసుపత్రి తోనే బిజీ అయిన డాక్టర్ సుగుణాకర్ రాజు ప్రభుత్వ వైద్యుడి ఉద్యోగం కోసం పెద్దగా ఆసక్తి చూపలేదు. కానీ, నాన్న కోరిక కాదనలేక ప్రభుత్వ సర్వీసులోకి వచ్చారు. 2000 సంవత్సరం జూలై 5న సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా జనగామ జిల్లా ఆసుపత్రిలో చేరారు. వైద్యంలో రారాజుగా వెలుగొందుతున్న సుగుణాకర్ రాజు ప్రసవం కోసం ఏరియా ఆసుపత్రికి వచ్చిన గూడ అరుణకు 30 సెకండ్లలో ఆపరేషన్ చేసి గర్భంలోని పాపను బయటకు తీసి తొమ్మిది నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశారు. ఈ ఆపరేషన్ ప్రపంచంలోనే వరల్డ్ ఫాస్టెస్ట్ సిజేరియన్ గా గుర్తింపు వచ్చింది. జనగామ ఎంసీహెచ్ లో ఒక నెలలో 501 కాన్పులు జరిపించి ఓ రికార్డు సొంతం చేసుకున్నారు. డీసీహెచ్, ఎంసీహెచ్ ఆస్పత్రులతో పాటు స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, జఫర్ గఢ్, బచ్చన్నపేట ఆసుపత్రులకు పర్యవేక్షకుడిగా పని చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేలు అందిస్తున్నారు. సుగుణాకర్ రాజు కృషి వల్ల పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుంది. జిల్లా ఆసుపత్రితో పాటు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో అనేక వసతులు సమకూర్చిన ఆయన జనగామలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు విశేష కృషి చేశారు. ఎయిడ్స్ కు సంబంధించిన ఏ ఆర్ టి సెంటర్, డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేశారు.

## సత్కారాలు..

వరల్డ్ ఫాస్టెస్ట్ సిజేరియన్ తో రికార్డ్ సృష్టించిన డాక్టర్ సుగుణాకర్ రాజు 16 సార్లు బెస్ట్ డాక్టర్ అవార్డులు పొందారు. పబ్లిక్, సోషల్ సర్వీస్ లో ముందున్న ఆయన రెండు ప్రపంచ రికార్డులు నమోదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డును అందజేసింది. భారతీయ దళిత సాహిత్య అకాడమీ నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, కాకతీయ యూనివర్సిటీతో పాటు తెలంగాణ ప్రభుత్వం నుంచి అవార్డులు వరించాయి. 2022లో బెస్ట్ బీఎఫ్ హెచ్ఐ అవార్డును పొందారు. వైద్యుడిగా విశిష్ట సేవలు అందిస్తున్న సుగుణాకర్ రాజును పలువురు జిల్లా కలెక్టర్లు ఉత్తమ డాక్టర్ గా ప్రశంసా పత్రాల అందజేసి సన్మానించారు. పూర్వ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, టి. రాజయ్య, ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వివిధ సందర్భాలలో డాక్టర్ సుగుణాకర్ రాజు చేసిన సేవలను ప్రశంసించారు.







# అమ్మ భాషకు ఆదరణ

- సీబీఎస్ఈ ఐసీఎస్సీ స్కూల్స్ లో తెలుగు బోధన
- వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** రాష్ట్రంలోని విద్యాలయాల్లో తెలుగు తప్పనిసరి చేస్తే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీబీఎస్ఈ, ఐసీఎస్సీ, ఐబీ కరికుళం బొదించే బోర్డుల పరిధిలోని పాఠశాలల్లోని 9, 10వ తరగతుల్లో తెలుగు బోధించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఒకప్పుడు ఆంగ్లం అంటే తడబాటు. ప్రపంచ భాషా ఇంగ్లీష్ పలకాలంటేనే ఇబ్బంది పడేవాళ్లు. ప్రస్తుతం స్వభాష తెలుగుకి ఈ పరిస్థితి ఎదురవుతుంది. ఎన్నో కారణాలతో నేటితరం తెలుగుపై పట్టు కోల్పోతున్నారు. సులభంగా సరళంగా మాట్లాడే తెలుగు భాషను విద్యార్థులు దాటవేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సీబీఎస్సీ వంటి విద్యాసంస్థల్లో తెలుగును తప్పనిసరి చేయడంతో భాషభిమానుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

### ప్రథమ భాషగా అమలు..

విద్యార్థుల మానసిక వికాసానికి సృజనాత్మక భావవ్యక్తీకరణకు మాతృభాషా దోహదపడుతుందని తెలుగు భాషాబిమానులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర స్కూల్ బోర్డులోని అన్ని విద్యాసంస్థలో 1 నుంచి 10వ తరగతి వరకు తెలుగు ప్రథమ భాషగా అమలవుతోంది. అన్ని తరగతులలో తెలుగు ఒక అంశంగా బోధిస్తున్నారు. అయితే రాష్ట్రంలో ఉన్న సీబీఎస్సీ, కేంద్రీయ విద్యాలయంతో పాటు ఇతర బోర్డులలో పాఠశాలల్లో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు త్రిభాష సూత్రం అనుసరిస్తున్నారు. విద్యాసంస్థల్లో పూర్తిస్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో బోధన సాగుతుండడంతో పిల్లలు మాతృభాషపై పట్టు కోల్పోతున్నారు. మరోవైపు కొన్ని విద్యాసంస్థల్లో తెలుగు సబ్జెక్టును ఐచికంగా మార్చారు. స్వభాషపై ఆసక్తి ఉన్నా అనివార్య పరిస్థితిలలో ఏదో ఒకటి ఎంచుకోవాల్సి వస్తుంది. 10 తర్వాత ఇంటర్ లో ఇదే పరిస్థితి. అత్యధిక మార్కుల సాధన లక్ష్యంగా కొందరు విద్యార్థులు ఇతర భాషలను ఎంచుకుంటున్నారు. 9వ తరగతిలో మాత్రం రెండు భాషా సబ్జెక్టులే ఉంటాయి. ఇందులో



ఆంగ్లం తప్పనిసరి.

### వచ్చే విద్యా సంవత్సరంలో..

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో ఇక తెలుగు తప్పనిసరిగా ఉండబోతోంది. వచ్చే విద్యా సంవత్సరంలో 9వ తరగతి ఆ తర్వాత 10లో తెలుగు సబ్జెక్టు విధిగా అమలు చేయనున్నారు. సీబీఎస్సీ ఐసీఎస్సీఐబీ సహా ఇతర బోర్డు పాఠశాలలను ఈ విధానం అమలు కావాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. 2025-26 విద్యా సంవత్సరంలో 9వ తరగతి 26-27 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులకు తెలుగు సబ్జెక్టు బోధించాలని స్పష్టం చేసింది.



### ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం..

**- పట్టూరి రామదేవి, స్కూల్ అసిస్టెంట్(తెలుగు), జడ్పీహెచ్ఎస్, మాదాపురం, మానుకోట**

తెలంగాణ ప్రభుత్వం తెలుగు సబ్జెక్టును తప్పనిసరిగా బోధించాలంటూ ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయం. మాతృభాష తెలుగు భాషపై పట్టు ఉంటేనే ఇతర భాషలు సులభంగా నేర్చుకోవచ్చు. మాతృభాష ద్వారా విద్యను అభ్యసిస్తే విషయ పరిజ్ఞానాన్ని ఈజీగా పెంపొందించుకోవచ్చు. ఇంతే కాకుండా విద్యార్థులలో సృజనాత్మక శక్తి పెరిగి తద్వారా స్వీయ, వ్యక్తిగత వికాసం అలవడుతుంది.



## అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ శాఖ ప్రారంభం

- వడ్డేపల్లిలో 10 వ బ్యాంక్ శాఖ

**వరంగల్ వాయిస్, వడ్డేపల్లి :** హనుమకొండ జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి ప్రశాంత్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ 10వ శాఖను సోమవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ అగ్రగామిగా నిలుస్తోందన్నారు. 1994 లో ఆవిర్భవించిన ఈ బ్యాంకు ఇప్పటి వరకు రూ.400 కోట్ల టర్నోవర్ పూర్తి చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్, కొండేటి శ్రీధర్, హనుమకొండ జిల్లా డీసీఓ సంజీవరెడ్డి, వరంగల్ జిల్లా డీసీఓ ఎం.నీరజ, జగన్మోహన్ రావు, బ్యాంకు డైరెక్టర్లు తోట సంపత్, ముందద వేణుగోపాల్, పాపిరెడ్డి, కూరపాటి చంద్రమౌళి, గౌసుద్దీన్, పవన్, మందా స్వప్న శ్రీనివాస్, హరినాథ్, ఫౌండర్ డైరెక్టర్ ముత్తిలింగం, పాలారం కృష్ణమూర్తి, బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు, బ్యాంకు సిబ్బంది, వ్యాపార ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు ములుగులో గవర్నర్ పర్యటన

- దత్తత గ్రామంలో పలు కార్యక్రమాలకు శ్రీకారం
- ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ దివాకర టీఎస్

**వరంగల్ వాయిస్, ములుగు :** గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దత్తత తీసుకున్న ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామానికి మంగళవారం రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లపై సమీక్షించారు. కొండపర్తి గ్రామంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, అనంతరం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుంటారని వెల్లడించారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పారిశుద్ధ పనులు చేపట్టాలని, అతిథి గృహంలోని గదులను శుభ్రంచేయాలని, శానిటేషన్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ములుగు, తాడ్వాయి మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# 24x7 అందుబాటులో ఉంటా

- నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్
- స్వాగతం పలికిన సిబ్బంది

**వరంగల్ వాయిస్, క్రైం :** ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 24x7 అందుబాటులో ఉంటానని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ గా సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు డీసీపీలు, అదనపు డీసీపీలు పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీస్ గౌరవవందనం స్వీకరించిన అనంతరం పూర్వ సీపీ అంబర్ కిషోర్ ఝా నుంచి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా నూతన పోలీస్ కమిషనర్ కు పుష్పాగుచ్చం అందించి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతస పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వంద శాతం శాంతి భద్రతలను కాపాడుతామన్నారు. ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు పనిచేస్తామన్నారు. ప్రధానంగా నేరాల నియంత్రణతో పాటు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కృషి చేస్తామన్నారు. సైబర్ క్రైం, మత్తు పదార్థాల కట్టడికి పాటుపడుతామన్నారు. మత్తు పదార్థాలు వినిగయోగించేవారు, విక్రయించేవారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. రాబోవు రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను డీసీపీలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ఏఎస్పీ చైతన్య,



అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసీపీలు, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేశారు.



## ఏప్రిల్ 27 న బీఆర్ఎస్ రజితోత్సవ వేడుకలు

### సభా వేదిక స్థలాలను పరిశీలించిన మాజీ మంత్రులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఏప్రిల్ 27 న వరంగల్ లో బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవాలను నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభకోసం వరంగల్‌లోని ఉనికిచెర్ల, బట్టుపల్లి ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం హరిత హోటల్ లో నిర్వహించిన సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చూడాలంటూ దిశా నిర్దేశం చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com